# ఖలీల్ జిబ్రాన్

## దేశ ద్రిమ్మరి

(అతని నీతి కథలు, లోకోక్తులు)

## పిచ్చివాడు

(అతని నీతి కథలు, కవితలు)

## మార్గదర్శి

అనువాదం

గుంటూరు హేమసుందర రెడ్డి

ఎమెస్కో

# దేశ ద్రిమ్మరి

## (అతని నీతి కథలు, లోకోక్తులు)

ఖలీల్ జిబ్రాన్ – రెండవ గ్రంథం

# ఇందులో...


1. డ్రిమ్మరి 5
2. బట్టలు 6
3. గ్రద్ద – భరత పక్షి 7
4. ప్రేమగీతం 9
5. కన్నీళ్లు – నవ్వు 10
6. సంత దగ్గర 11
7. ఇద్దరు రాకుమార్తెలు 12
8. ప్రకాశవంతమైన మెరుపు 13
9. ఋషి–జంతువులు 14
10. ప్రవక్త – చిన్నపిల్లవాడు 15
11. ముత్యం 17
12. శరీరం – ఆత్మ 18
13. రాజు 19
14. ఇసుకమీద 22
15. మూడు బహుమతులు 23
16. శాంతి–యుద్ధము 24
17. నాట్యగత్తె 25
18. ఇద్దరు రక్షక దేవతలు 26
19. విగ్రహం 28
20. మార్పిడి 29
21. ప్రేమ–ద్వేషం 30
22. స్వప్నాలు 30
23. పిచ్చివాడు 31
24. కప్పలు 32
25. న్యాయసూత్రాలు – న్యాయసూత్రాల రచన 34
26. నిన్న, నేడు, రేపు 35
27. వేదాంతి – చెప్పులు కుట్టేవాడు 36
28. వంతెనలు నిర్మించేవారు 37
29. జాద్ స్థలం 38
30. బంగారు పటకా (బెల్టు) 40
31. ఎర్రనేల (గరపనేల) 41
32. పౌర్ణమి చంద్రుడు 41
33. ఋషి ప్రవక్త 42
34. చాలా పాత ద్రాక్ష సారాయి 43
35. రెండు పద్యాలు 44
36. లేడీ రూత్ 45
37. చిట్టెలుక – పిల్లి 46
38. శాపం 47
39. దానిమ్మకాయలు 48
40. ఒక దేవుడు, పలువురు దేవుళ్లు 49
41. చెవిటి భార్య 50
42. అన్వేషణ 52
43. రాజదండం 53
44. దారి 54
45. తిమింగలం – సీతాకోక చిలుక 55
46. శాంతి అంటుకుంటే వ్యాపించుతుంది 56
47. నీడ 57
48. డెబ్బై 58
49. దేవుడిని కనుగొనటం 59
50. నది 60
51. ఇద్దరు వేటగాళ్లు 61
52. ఇంకొక ద్రిమ్మరి 62

# ద్రిమ్మరి

నేను, అతన్ని నాలుగు రోడ్ల కూడలిలో కలుసుకున్నాను; అతని దగ్గర ఒక దుప్పటి, చేతి కర్ర మాత్రమే ఉన్నాయి. అతని ముఖం బాధ అనే ముసుగుతో కప్పబడి ఉంది. మేము ఒకరినొకరం పలకరించుకున్నాం. నేను అన్నాను, అతడితో, "నా ఇంటికి రండి, నా అతిథిగా ఉండండి."

మరి, అతను వచ్చాడు.

నా భార్య, పిల్లలు వాకిట్లోనే మమ్మల్ని కలుసుకున్నారు. అతను వారిని చూసి, చిరునవ్వు నవ్వాడు. వారు అతని రాకను అభిమానించారు.

తరువాత, మేమందరం కలిసి, బల్ల దగ్గర కూర్చున్నాం. అతనితో మేము సంతోషంగా ఉన్నాం. ఎందుకంటే, అతనిలో ఒక నిశ్శబ్దం, ఒక రహస్యం లాంటిది ఉంది.

రాత్రి భోజనం తర్వాత, మేము నెగడు దగ్గర చేరాం. నేను అతని సంచారాలను గూర్చి అడిగాను.

అతను మాకు అనేక కథలు చెప్పాడు, ఆరాత్రి, మరుసటి రోజు కూడా. కాని, నేను చెప్పబోయే విషయాలు ఆయన కష్టదినాలను గురించినవే, కాని అతను మాత్రం దయతో ఉన్నాడు. ఈ కథలు, ఆయన దుమ్ములో, ఓర్పుతో రోడ్డుమీద తిరిగిన సంగతులే.

తరువాత, మూడురోజులకి అతను మమ్మల్ని వదిలి వెళ్లాడు. కాని మేము భావించలేదు, ఒక అతిథి వెళ్లిపోయాడని, మాలో ఒకరు బయట తోటలోనే ఉన్నారని, ఇంకా ఇంట్లోకి రాలేదని అనుకుంటున్నాం.

# బట్టలు

ఒక రోజున అందం, కురూపితనం, సముద్రం ఒడ్డున కలుసుకున్నాయి. అవి ఒకదానితో ఒకటి అనుకున్నాయి, "మనం సముద్రంలో స్నానం చేద్దాం.?"

తరువాత, అవి బట్టలు విప్పాయి, నీళ్లలో ఈత కొట్టాయి. కొంతసేపటి తరువాత కురూపితనం తిరిగి ఒడ్డుకొచ్చింది, అందపు బట్టలు, తను తొడుక్కుని నడిచి తన దారిన వెళ్లిపోయింది.

మరి అందం కూడా సముద్రం నుండి బయటకు వచ్చింది. కాని తన బట్టలు లేవు. నగ్నంగా ఉండటానికి సిగ్గు పడింది. అందుకని, కురూపి బట్టలను వేసుకుంది. అందం కూడా తన దారిన తను వెళ్లిపోయింది.

కాని ఇవ్వాళ కూడా స్త్రీలూ, పురుషులూ వారి దుస్తులు చూసి పొరబడుతూనే ఉన్నారు.

అయినా అందం ముఖం చూసిన వాళ్లు కొందరు ఆమె ధరించిన దుస్తులేవైనప్పటికీ ఆమెను గుర్తుపడుతున్నారు, అలాగే కురూపితనం ముఖం తెలిసిన వాళ్లు కొందరి విషయంలో కూడా, కురూపితనం తన దుస్తులతో వాళ్ల కళ్లు కప్పలేకపోయింది.